22 . 09. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper

సోమవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 115 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH



తెలంగాణ సమాజానికి దిక్సూచి

## కొండ లక్ష్మణ్ బాపూజీ..

- రాష్ట్రం సిద్ధించినా ఆయన ఆశయాలు ఇంకా నెరవేరలే...!
- వర్ధంతి కార్యక్రమంలో ఆదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్..




## రాష్ట్రం అంతా సౌభాగ్యంగా ఉండాలి

- ఈ తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగ తో సుఖశాంతులు పెంపొందాలి
- మహిళలు సంపదతో ఆర్థికంగా ఎదగాలి
- హనుమకొండ వేయి స్తంభాల దేవాలయం వద్ద రాష్ట్ర స్థాయి బతుకమ్మ పండుగ ప్రారంభోత్సవంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**హనుమకొండ వెలుతురు సెప్టెంబర్ 21:** ప్రకృతిలో లభించే తీరొక్క పూలతో తొమ్మిది రోజులపాటు మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో గౌరమ్మను పూజిస్తారని, వారి పూజలు ఫలప్రదమై రాష్ట్రంతో పాటు ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం తెలంగాణ సంగీత అకాడమీ ఆధ్వర్యంలో కాళోజి కళా క్షేత్రంలో కాకతీయ నృత్య ప్రదర్శనతో పాటు, వేయి స్తంభాల గుడి వద్ద బతుకమ్మ పండుగ ప్రారంభోత్సవ

## ఎసిబి పనితీరు మెరుగుపడాలి



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 21:** తెలంగాణలో ఏసీబీ పనితీరు ను మరింత మెరుగు పరుచుకోవాలన్న అభిప్రాయం ప్రజల నుండి వ్యక్తం అవుతోంది. కేవలం చిన్న ఉద్యోగులను మాత్రమే టార్గెట్ చేయకుండా బడా తిమింగలను పట్టుకుంటే బాగుటుంది అంటున్నారు. ప్రభుత్వ పరిధిలో జీతాలు తీసుకొనే వారందరిపై ద్రుష్టి పెట్టాలన్న డిమాండ్ పెరుగుతుంది.అనిశా ట్రాప్ చేస్తున్నా చాల కేసుల్లో చాల వరకు ఫైళ్లు పెండింగ్ లో లేనట్లు తెలుస్తోంది.అసలు అవినీతి చేస్తున్న వారిపై ఫోకస్ పెట్టకుండా ఉడతా భక్తి లాగా మాత్రమే చేస్తున్నారన్న ప్రచారం ఉంది. మున్సిపల్,జీహెచ్ ఎంసీ,ఎంఎయుడి , పోలీస్ శాఖ , రెవెన్యూ డిపార్ట్మెంట్ లపై ఎందుకు రైడ్ చేయడం లేదన్న ప్రశ్న ఉత్పన్నం అవుతుంది. ముఖ్యంగా సీఎం చూస్తున్న మున్సిపల్ శాఖలో అవినీతి మరింత పెరిగిందన్న అపవాదు ఉంది.ఇటీవల కాలంలో ఓ ఇంజనీర్ ను పట్టుకున్న ఏసిబి అధికారులకు డిజి నుండి స్పష్టమైన ఆదేశాలు వెళ్లినట్లు సమాచారం.అయితే సదరు ఇంజనీర్ వద్ద పెద్ద మొత్తంలో డబ్బు పట్టుబడలేదు.చివరకు ఎంక్వేరి లో ఎక్కడ ఫైల్ పెండింగ్ లేదు.కేవలం యాభై వేలు లంచం తీసుకుంటు పట్టుబడ్డ ఇంజనీర్ వద్ద పెద్ద మొత్తంలో డబ్బు లేకపోవడం శోచనీయం. లేటెస్ట్ గా విద్యుత్ శాఖలో ఎడి కేసులో కేసులో కూడా ఇదే జరిగినట్లు తెలుస్తోంది. రాజకీయ నేతల ప్రోద్భలంతో ఈ కేసును ముందుకు తీసుకువెళ్లినట్లు సమాచారం.ఇన్ఫర్మేషన్ యాక్ట్ లో దాదాపు పన్నెండు ఫాల్స్ కేసులు తేలినట్లు తెలుస్తోంది. గతంలో ఓ అధికారి మీద పిర్యాదు వస్తే ఎంక్వేరి ఉండేది. ఇప్పుడు ఎలాంటి ఎంక్వేరి లేకుండా నేరుగా పట్టుకోవడంతో చిన్న చిన్న ఉద్యోగులు నష్టపోతున్నారన్న విమర్శ ఉంది. అలా కాకుండా సర్కార్ అండర్ లో పనిచేసి ప్రభుత్వ ఖజానాను కుల్లబోడిసే వారిపై తగిన చర్యలు చేపడితే సామాన్యులకు మేలు జరుగుతుంది అంటున్నారు విశ్లేషకులు.ఏసీబీ లో ఉన్న ఫైనల్ రిపోర్ట్స్ సైతం ప్రభుత్వానికి చేరడం లేదన్న విమర్శలు ఉన్నాయి. గత ప్రభుత్వాలు ఏసీబీలో పట్టుబడ్డ కేసుల వివరాలు, నివేదికను రెండు మూడు నెలల్లోనే పంపే అవకాశం ఉండేది.కానీ ఇప్పుడు ఏళ్ల తరబడి పంపడం లేదు.అమాయకులను కాకుండా భారీగా అక్రమ ఆస్తులు కూడబెట్టే వారిపై ద్రుష్టి పెట్టాలని ముఖ్య మంత్రిని వేడుకుంటున్నారు జనం.



వాళ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ

## వదలను

- చింతమడక బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎంపీ కవిత
- వేదికపై ప్రసంగిస్తూ భావోద్వేగానికి లోనైన వైనం
- సిద్దిపేట, చింతమడక కొందరి సొంత ఆస్తి కాదంటూ విమర్శలు
- తెలంగాణ ఉద్యమానికి చింతమడక గ్రామమే పునాది
- కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు



తెలంగాణ మున్సిపల్ శాఖలో

## గందరగోళం

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 21:** తెలంగాణ మునిసిపల్ శాఖలో గందరగోళం నెలకొంది.సీఎం చూస్తున్న డిపార్ట్మెంట్ లో రెగ్యులర్ గా ఫైళ్లు కదలకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. రొటీన్ అడ్మినిస్ట్రేషన్ సైతం సరిగా నడవడం లేదన్నా ఆరోపణలు వినిపిస్తున్నాయి.సెక్రెటరీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఇలంబర్తి వ్యవహార శైలిపై సీఎంకు పిర్యాదు చేసే యోచనలో ఉన్నారు బాధితులు. సెక్రెటరిగా ఛార్జ్ తీసుకున్నప్పటి నుండి ఇప్పటివరకు ఒక్క ఫైల్ మీద సంతకం పెట్టిన పరిస్థితి లేదు.వందల కొద్దీ ఫైళ్లు పేరుకుపోవడం శాఖ పనితీరుకు అద్దం పడుతుంది.సదరు అధికారి ఎక్కడ పనిచేసిన ఆరు నెలల కంటే ఎక్కువ పనిచేసిన పరిస్థితి లేదు.ప్రభుత్వం,పార్టీ నుండి ఎవరు ఎలాంటి రెఫరెన్స్ ఇచ్చిన తిరస్కరించడంతో అఫిసర్ తీరుపై జోరుగా ప్రభుత్వ వర్గాల్లో చర్చ నడుస్తోంది. సమస్య పరిస్కారం కోసం ఎవరైనా వెళితే నెలల తరబడి తిప్పించుకోవడంతో నేరుగా ముఖ్యమంత్రినే కలిసి తమ గోడు వెళ్ళబోసుకోవాలని యోచిస్తున్నట్లు సమాచారం. ఇలాంటి అధికారి వల్ల సర్కార్ ఇరకాటంలో పడే అవకాశాలు ఉన్నాయంటున్నారు. సంబంధిత శాఖలో బాధ్యతలు నిర్వర్తించడం తనకు అస్సలు ఇష్టం లేదని సన్నిహితుల వద్ద చెప్తున్నట్లు వినికిడి.లేటెస్ట్ గా అధికార పార్టీకి చెందిన ఓ నేత ఈష్యుమీద కలిస్తే మొహం మీదనే చేయడం వీలుకాదని చెప్పారట.ఐదు వందలకు పైగా రొటీన్ ఫైళ్లు పెండింగ్ లో ఉండటంతో శాఖలో తీవ్రమైన ఇబ్బందులు తప్పడం లేదట. హెచ్ఎండిఎ, జీహెచ్ఎంసీ ల పరిస్థితి అలాగే ఉందట.ఇటీవల కాలంలోముగ్గురు ఐఏఎస్ లకు సీఎం క్లాస్ తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇలా శాఖపరమైన ఇబ్బందులు ఉన్న వాటిమీద ఇంటలిజెన్స్ ద్రుష్టి పెట్టి సీఎంకు నివేదిక ఇస్తే బాగుంటుందన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది ప్రజల నుండి.

## హెచ్-1బి వీసా ఫీజు పెంపుపై ఆందోళన వ్యక్తం చేసిన రాష్ట్ర రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్





## జీఎస్టీ సంస్కరణలవల్ల జరిగిన నష్టమేంది?

### దమ్ముంటే మీడియా ముందు చెప్పండి

- ఇడ్లీ, దోశ, వడ అంటూ పనికిమాలిన మాటలు మాట్లాడమేంది?
- దేశ ఆర్థిక మంత్రి నిర్మలా దక్షిణాది వ్యక్తే కాదా?
- నిజంగా సమస్య ఉంటే ఆమె ద్రుష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవచ్చు కదా?
- కొండా లక్ష్మణ్ బాపూజీ మీరే తెలంగాణ స్ఫూర్తి
- కరీంనగర్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్స్....
- కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన బండి సంజయ్

*జీఎస్టీ సంస్కరణలవల్ల ప్రజలకు జరిగిన నష్టమేమిటో చెప్పకుండా ఇడ్లీ, దోశ, వడ అంటూ పనికిమాలిన మాటలు మాట్లాడటం సరికాదంటూ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. దేశ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దక్షిణాది వ్యక్తేనని, నిజంగా జీఎస్టీ సంస్కరణలవల్ల ఏదైనా సమస్య ఉంటే ఆమె ద్రుష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా బండి సంజయ్ ఆదివారం రోజున కరీంనగర్ లో జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు సహా స్థానిక బీజేపీ నేతలతో కలిసి కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళులు అర్పించారు.*

**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 21:** తెలంగాణ ఉద్యమ పతాక చేనేత సహకారోద్యమ నేత భరతమాత ఒంటిపై మెరిసే చేనేత వస్త్రం నిజాం నిరంకుశ పాలనపై తిరుగుబావుటా తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక తిరుగుబాటుకు తొలి బావుటా కొమరం భీమ నడయాడిన ఆదివాసీ మట్టిపూల పరిమళాలు వెదజల్లే నేలపై మెరిసిన పతాక బడుగు బలహీన వర్గాల స్ఫూర్తి ప్రదాత నిజాయితీకు నిలువుటద్దం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తన ఇంటినే త్యాగం చేసిన జల ద్రుశ్య ప్రదాత (కేసీఆర్ మొట్ట మొదట పార్టీ పెడతానంటే తన ఇంటినే టీఆర్ఎస్ ఆఫీస్ (జల ద్రుశ్యం) గా మార్చి తెలంగాణ రాష్ట్ర అంకుర్పారణకు చేసిన మహనీయుడు మన కొండా లక్ష్మణ్ బాపూజీ. ఇయాళ ఆ మహనీయుడి వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తూ ఆయనను స్మరించుకునే అవకాశం వచ్చింది.నమ్మిన సిద్ధాంతాల కోసం జీవితాన్ని ధారపోసిన మహనీయుడు బాపూజీ. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం శక్తివంచన లేకుండా కృషి చేసిన నాయకుడు. చేనేత, చేతివృత్తుల కార్మికుల కంచంలో అన్నం




మెతుకుగా మారిన మానవతావాది కొండా లక్ష్మణ్ బాపూజీ. స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీ టోపీ పెట్టుకుని 'సిటిజన్ ప్రొటెక్షన్ కమిటీ' పేరుతో పౌర హక్కుల కోసం పోరాడి అనేక సార్లు జైలుకు వెళ్లిన యోధుడు బాపూజీ. ఆధిపత్యాన్ని సహించని వ్యక్తిత్వం బాపూజీ సొంతం. తన జీవితమంతా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, బలహీనవర్గాలకు రాజ్యాధికారం అనే లక్ష్యాల కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ. నిజాం రాజును



## మేడారంలో రేపు సీఎం పర్యటన

### రంగంలోకి దిగిన సీతక్క

### మేడారంలో అధికారులు, పూజారులతో సమీక్షలు



**మేడారం వెలుతురు సెప్టెంబర్ 21:** మంగళవారం మేడారం పర్యటనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్న నేపథ్యంలో మంత్రి సీతక్క రంగంలోకి దిగారు. సీఎం పర్యటన విజయవంతం చేసేందుకు ఆమె మేడారంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ, జిల్లా అధికార యంత్రాంగంతో పాటు సమ్మక్క సారలమ్మల పూజారులతో సమీక్ష చేపట్టారు. మంగళవారం నాడు మేడారం అభివృద్ధి ప్రణాళికను ఖరారు చేయనున్న ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను అధికారులు చురుగ్గా చేపడుతుండగా... ఎలాంటి లోటుపాట్లు లేకుండా సీతక్క స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యేగా, మంత్రిగా ప్రతి విభాగానికి మార్గనిర్దేశం చేస్తూ, చేపట్టాల్సిన పనులపై ఆదేశాలు ఇస్తున్నారు.

## తెలంగాణ సమాజానికి దిక్సూచి కొండ లక్ష్మణ్ బాపూజీ..

**ఆదిలాబాద్ వెలుతురు సెప్టెంబర్ 21:**

తెలంగాణ రాష్ట్రమే లక్ష్యంగా కొండ లక్ష్మణ్ బాపూజీ తన జీవిత చరమాంకం వరకు ఉద్యమాలతో ఊపిరి పోసి రాష్ట్రం సిద్ధించే వరకు పోరాడి అమరుడైన మహా నాయకుడని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతి సందర్భంగా ఆదిలాబాద్ లోని కొండా లక్ష్మణ్ బాపూజీ చౌక్ లో పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. పేద బడుగు వర్గాల కోసం తెలంగాణ విముక్తి కోసం తన జీవితాన్ని త్యాగం చేశారని కొనియాడారు. తన ఆస్తులను తెలంగాణ సమాజానికి అంకితం చేశారని అన్నారు. బీసీ వర్గాల నుండి ఎదిగిన గొప్ప నేత కొండా లక్ష్మణ్ బాపూజీ త్యాగాలు నేటి సమాజానికి స్ఫూర్తి ఇస్తాయన్నారు. రాష్ట్రం సిద్ధించినప్పటికీ ఇంకా ఆయన ఆశయాలు ఆకాంక్షలు నెరవేరలేదని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వం నిర్వహించే భవనాలకు ఆయన పేరు పెట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చౌరస్తాను. మరింత నందనవనంగా తీర్చిదిద్దామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు, బిజెపి నాయకులు కామన్ విట్టల్, కాసర్ల శ్రీనివాస్, రాకేష్ పద్మవర్, బాసదత్తు, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బేత రమేష్, బీసీ సంఘం అధ్యక్షులు చిక్కాల దత్తు, పద్మశాలి సంగం జిల్లా నాయకులు సత్యనారాయణ, ఆశమ్మ, జిట్ట రమేష్, బొమ్మ కంటి రమేష్ ఆకుల ప్రవీణ్., ఉష న్న, దాసరి రమేష్ , సామల ప్రశాంత్, చిలుక విలాస్, మోర ఆశన్న, బూర్ల శంకరయ్య, మహిళా అధ్యక్షురాలు నవత, రమాదేవి, మాజీ కౌన్సిలర్ ధోని జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## హెచ్-1బి వీసా ఫీజు పెంపుపై ఆందోళన వ్యక్తం చేసిన రాష్ట్ర రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, వెలుతురు 21 సెప్టెంబర్ 2025:**

అమెరికా ప్రభుత్వం హెచ్–1బి వీసా ఫీజును సుమారు రూ.90 లక్షలు (సుమారు 1 లక్ష అమెరికన్ డాలర్లు) వరకు పెంచే నిర్ణయంపై రాష్ట్ర రవాణా మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ ఆందోళన వ్యక్తం చేశారు. "ఇండో–అమెరికా సంబంధాల బలం ప్రతిభ, సాంకేతికత పరస్పర మార్పిడిలో ఉంది. ఇంత భారీగా ఒక్కసారిగా ఫీజు పెంపు చేయడం మా యువతపై, అంతర్జాతీయ స్థాయిలో పనిచేస్తున్న కంపెనీలపై తీవ్రమైన అనిశ్చితి కలిగిస్తుంది. మన దేశం, ముఖ్యంగా తెలంగాణ ఐటీ వృత్తిదారుల ప్రయోజనాలను కాపాడేలా భారత ప్రభుత్వం వెంటనే దౌత్యపరమైన చర్యలు తీసుకోవాలి" అని అన్నారు. హైదరాబాద్‌ను కేంద్రంగా చేసుకొని అమెరికాకు వెళ్తున్న వేలాది మంది ఐటీ నిపుణులు ఈ నిర్ణయం వల్ల ఉద్యోగ, వ్యాపార అవకాశాలపై ప్రభావం పడే ప్రమాదం ఉందని మంత్రి పేర్కొన్నారు. అమెరికా ప్రభుత్వం ఈ విషయంలో ఆర్థిక, వ్యాపార పరమైన దుష్పరిణామాలను అర్థం చేసుకునేలా ఐటీ కంపెనీలు, పరిశ్రమ సంఘాలు, ఎన్ఆర్ఐ నెట్‌వర్కులు ఒకే వేదికపైకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. తొలగింపులు లేదా ఇబ్బందులు ఎదుర్కొనే నిపుణుల కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం అవసరమైన సహాయాన్ని అందించడానికి సిద్ధంగా ఉందని మరియు కేంద్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసి రాష్ట్ర ప్రతిభకు తగిన రక్షణ కల్పించడానికి కట్టుబడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ భరోసా ఇచ్చారు.

## వాళ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ
# వదలను

**సిద్దిపేట వెలుతురు సెప్టెంబర్ 21:**

బీఆర్ఎస్ ఎంపీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. తనను తన కుటుంబం నుంచే దూరం చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టనని ఆమె తీవ్ర స్వరంతో హెచ్చరించారు. సిద్దిపేట జిల్లాలోని చింతమడక గ్రామంలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఆమె, ప్రసంగం సందర్భంగా భావోద్వేగానికి గురయ్యారు. కొందరు నేతల తీరుపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. గ్రామస్థుల ఆహ్వానం మేరకు చింతమడక వచ్చిన కవిత, బతుకమ్మ వేడుకల వేదికపై మాట్లాడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. "సిద్దిపేట, చింతమడకను కొందరు తమ సొంత ఆస్తిగా భావిస్తున్నారు. నేను ఇక్కడికి వస్తుంటే ఇప్పటికీ ఆంక్షలు పెడుతున్నారు" అని ఆమె విమర్శించారు. తెలంగాణ ఉద్యమ సమయంలోనూ, ఇప్పుడు కూడా తనకు అడ్డంకులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమానికి చింతమడక గ్రామమే పునాది అని కవిత గుర్తుచేశారు. "ఈ మట్టి నుంచే ఒక



ఉద్యమం మొదలై చరిత్ర సృష్టించింది. కేసీఆర్ గారు ఇక్కడి నుంచే ప్రత్యేక రాష్ట్రం కోసం అడుగు ముందుకేశారు" అని తెలిపారు. చిన్నప్పటి నుంచి ఈ గ్రామంలో కులాలు, మతాలకు అతీతంగా పండుగలు జరుపుకునే సంస్కృతిని చూశానని, అదే స్ఫూర్తితో తాను రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తున్నానని చెప్పారు. ఈ సందర్భంగా తన ఆవేదనను వెళ్లగక్కిన కవిత, "కేసీఆర్‌కు చెడ్డపేరు తెచ్చే వారి గురించి నేను మాట్లాడినప్పుడు, నాపైనే దుష్ప్రచారం చేసి బద్నాం చేశారు. నా కుటుంబం నుంచి నన్ను వేరు చేసిన వాళ్లను నేను వదలను" అంటూ భావోద్వేగంతో హెచ్చరించారు. చింతమడక చిరుతపులులను కన్న గడ్డ అని, ఎన్ని రాజకీయ ఆంక్షలు పెట్టినా మళ్లీ ఇక్కడికి వస్తూనే ఉంటానని స్పష్టం చేశారు. అనంతరం గ్రామస్థులతో కలిసి ఆమె బతుకమ్మ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## మేడారంలో రేపు సీఎం పర్యటన



ఎంగిలిపూల బతుకమ్మ పండుగ నాడు కూడా తన భాద్యతలను విస్మరించకుండా ఉదయం 10 గంటలకు మేడారానికి చేరుకున్న మంత్రి సీతక్క సీఎం పర్యటన ఏర్పాట్లను సమీక్షించారు. ఆలయ ప్రాంగణంలో చేయాల్సిన మార్పులపై పూజారుల అభిప్రాయాలను తెలుసుకుంటూ, వారి సూచనలను అధికారులు అనుసరించేలా చర్యలు చేపట్టారు. మేడారం అభివృద్ధి ప్రణాళికలో భాగంగా భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, సీఎం రేవంత్ రెడ్డి పర్యటనలో అభివృద్ధి ప్రణాళికను ఖరారు చేస్తారని.. అనంతరం అభివృద్ధి పనులు వేగవంతమవుతాయని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

# రాష్ట్రం అంతా సౌభాగ్యంగా ఉండాలి











కార్యక్రమాల్లో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, తదితరులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ పండుగ ప్రారంభోత్సవ కార్యక్రమం పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలతో కలిసి ప్రారంభించుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి బతుకమ్మ పండుగను పురస్కరించుకొని పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ పండుగను మహిళలు ఎంతో శ్రద్ధతో పూజలు నిర్వహిస్తారని, గౌరమ్మను ఎంతో భక్తి శ్రద్ధలతో పూజిస్తారు అన్నారు. ఈ బతుకమ్మ పండుగ తొమ్మిది రోజుల పలవంతం కావాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో మహిళలంతా ఆర్థికంగా ఎదగడంతో పాటు శక్తివంతులుగా ఎదగాలని అన్నారు. అంతకుముందు హనుమకొండ బాలసముద్రంలోని కాళోజి కళా క్షేత్రంలో కాకతీయ నృత్య నాటకోత్సవం ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని తెలియజేస్తూ తెలంగాణ సంగీత, నాటక అకాడమీ ఛైర్ పర్సన్ ఆచార్య అలేఖ్య పుంజాల ఆధ్వర్యంలో ప్రదర్శించిన నృత్య నాటకాన్ని డిప్యూటీ సీఎం, మంత్రులు, ఎంపి, ఎమ్మెల్యేలు, ఇతర ప్రముఖులు తిలకించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ ఉత్సవం మన సంస్కృతి సంప్రదాయాలకు నిదర్శనంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని ఆడపడుచులకు



అందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మంత్రులు కొండా సురేఖ, సీతక్క స్వయంగా బతుకమ్మ పాటలు పాడుతూ ఆకట్టుకున్నారు.. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లాలో కలెక్టర్లు స్నేహ శబరీష్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ సంస్కరణలవల్ల జరిగిన నష్టమేంది?

అంతమొందిస్తే తప్ప హైదరాబాద్ సంస్థాన ప్రజలకు విముక్తి లేదని భావించిన బాపూజీ మీర్ ఉస్మాన్ అలీఖాన్‌పై బాంబు దాడికి వ్యూహం రచించి అమలు చేసిన వ్యూహకర్త. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నిర్బంధించబడిన నాయకులకు పార్టీలతో నిమిత్తం లేకుండా ఉచిత న్యాయ సహాయం అందించిన గొప్ప న్యాయవాది బాపూజీ. పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉపసభాపతిగా, మంత్రిగా, శాసనసభ్యునిగా మచ్చలేని నాయకుడిగా సేవలందిస్తూ ఈ తరం నాయకులకు స్ఫూర్తిగా నిలిచిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ. తెలుగు నేలపై సైకిల్ యాత్ర, పాదయాత్రలకు శ్రీకారం చుట్టిన మొట్ట మొదటి వ్యక్తి. ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన నాయకుడు కొండా లక్ష్మణ్. 'తెలంగాణ పీపుల్స్ పార్టీ' స్థాపించి ప్రత్యేక రాష్ట్ర కాంక్షను చాటిన బాపూజీ తన నివాసమైన 'జలదృశ్యం' లోనే తెలంగాణ రాష్ట్ర సమితికి పురుడు పోశారు. అంతే కాదు....తెలంగాణ తల్లికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోసం నినందించిన ప్రతి ఒక్కరికీ అండగా నిలిచిన (దేవేందర్ గౌడ్, ఆలె నరేంద్ర, గద్దర్, విమలక్క) మహనీయుడు మన బాపూజీ కొండా లక్ష్మణ్ జీ. 96 సంవత్సరాల పండు ప్రాయంలో కూడా ఎముకలు కొరికే చలిని లెక్క చేయకుండా ఢిల్లీలోని జంతర్ మంతర్‌లో తెలంగాణ కోసం దీక్ష చేశారంటే బాపూజీకి తెలంగాణపట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం. బాపూజీ విలువలు, త్యాగం, పట్టుదల, నిజాయితీ, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శనీయం. ఈ సందర్భంగా నేను ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరేదొక్కటే. మనం ఇయాళ ఉంటాం...రేపు పోతాం... కానీ మనం చేసే మంచి మాత్రం నిత్య నూతనం. ఎప్పటికీ బతికు ఉంటది. పది మందికి స్ఫూర్తినిస్తది. ఆ స్ఫూర్తే మన కొండా లక్ష్మణ్ బాపూజీ. ఆ మహనీయుడు చేసిన



త్యాగాలను, నిజాయితీని నేటి తరానికే కాదు, భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది. అందుకే కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి, వర్ధంతిని ఊరూవాడా అధికారికంగా జరుపుకునేలా కార్యక్రమాలు నిర్వహించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉంది. తద్వారా కొండా లక్ష్మణ్ బాపూజీ కలలు కన్న తెలంగాణ గ్రామ స్వరాజ్యాన్ని సాధించుకుందాం. అట్లాగే ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీ పుట్టినరోజును పురస్కరించుకుని ఈనెల 17 నుండి అక్టోబర్ 2 వరకు సేవా పక్షోత్సవాలు నిర్వహిస్తున్నాం. అందులో భాగంగా నేటి నుండి 29 వరకు ప్రతి రోజు జీఎస్టీ సంస్కరణ వల్ల జరిగిన ప్రయోజనాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తాం. జీఎస్టీపై పెద్ద ఎత్తున సంస్కరణలు తెచ్చాం. రేపటి నుండి జీఎస్టీ కొనుగోలు దారులకు, అమ్మకం దారులను సనన్మానిస్తాం. దురద్రుష్టమేందంటే ఇడ్లీ దోశ, వడ అంటూ, సౌత్, నార్త్ అంటూ పనిలేనోళ్లు పనికిమాలిన మాటలు మాట్లాడుతున్నరు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సౌత్ వ్యక్తి. ఏమైనా ఇబ్బందులుంటే ఆమెతో మాట్లాడి సమస్య ఉంటే పరిష్కరించుకోవచ్చు. లేకుంటే నష్టం జరిగితే మీడియా ద్వారా ప్రజలకు చెప్పవచ్చు. అట్లాకాకుండా ఇడ్లీ దోశ వడ అంటూ అడ్డగోలుగా మాట్లాడితే ఎట్లా? అట్లాండోళ్లకు ప్రజలే బుద్ది చెబుతారు.

## ఆర్ఎస్ఎస్ ప్రారంభమై 100 సంవత్సరాలు...

### తెలంగాణ ప్రాంత కార్యకారిణి సభ్యులు బూర్ల దక్షిణామూర్తి...



**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 21:**

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రారంభమై వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న శుభసందర్భంలో ఉన్నామని తెలంగాణ ప్రాంత కార్యకారిణి సభ్యులు బూర్ల దక్షిణామూర్తి అన్నారు. ఆదివారం రోజున అయోధ్యపురి మండలం గణేష్ నగర్ బస్తీ విజయదశమి ఉత్సవం కరీంనగర్ లోని అతిథి బాంకెట్ హాల్లో జరిగింది. ఈ ఉత్సవ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన ఆదరణీయ బూర్ల దక్షిణామూర్తి జీ మాట్లాడుతూ సంఘం ప్రారంభించి 100 సంవత్సరాలు పూర్తి అయిందన్నారు. , డాక్టర్ హెగ్డేవార్ 16 మంది బాలలతో నాగపూర్ కేంద్రంగా సంఘం ప్రారంభించి పెద్ద పెద్ద నగరంలో 50 శాఖల వరకు విస్తరించి దేశంలో అన్ని ప్రాంతాల్లో ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలు ప్రారంభమయ్యాయన్నారు. ముఖ్యంగా ఆర్ఎస్ఎస్ స్థాపన జరిగిన 15 సంవత్సరాల తరువాత మాధవరావు సదాశివ గోల్వాల్కర్ తర్వాత బాధ్యతలతో దేశంలోని అన్ని జిల్లాల స్థాయి వరకు సంఘ శాఖలు విస్తరించాయన్నారు. అందరినీ ఏకీకృతం చేయడమే లక్ష సాధనగా ఈ వంద సంవత్సరములలో భాగంగా పంచ పరివర్తన్ దేశానికి ఎంతో అవసరమని భావించి ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా మొదటగా సామాజిక సమరసత, ప్రకృతి పర్యావరణ, కుటుంబ ప్రబోధన్, పౌర విధులు, స్వదేశీ వివరిస్తూ హిందువులకు సంస్కృతి, సంస్కారాలు తెలియజేసేలా ప్రోగ్రాములు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రతి పౌరుడు దేశ బాధ్యతలను తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం అందరికీ "షమ్మీ బంగారం" అందించి ప్రసాద వితరణ చేపట్టారు. .. ఈ ఉత్సవములో మాననీయ జిల్లా సంఘచాలక్ సీఏ నిరంజనా చారి తో పాటు ఘనవేష ధారి 56 స్వయం సేవకులు . మాతలు, బాలలు, దాదాపు145 మంది పాల్గొన్నారు.



## తోట సాగర్ ను పరామర్శించిన కేంద్రమంత్రి బండి సంజయ్...



**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 21:**

బిజెపి నాయకుడు , ఏడవ డివిజన్ హౌసింగ్ బోర్డ్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ తోట సాగర్ ఇటీవల మైల్డ్ హార్ట్ స్ట్రోక్ తో అనారోగ్య బారిన పడ్డారు. ఆ సమయంలో ఢిల్లీలో ఉన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ తోట సాగర్ అనారోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని ఫోన్లో మాట్లాడిఆందోళన చెందవద్దని , ధైర్యంగా ఉండాలని నేనున్నాననే భరోసాను తోట సాగర్ కు కల్పించారు. అయితే ఆదివారం రోజున తోట సాగర్ ఇంటికి నేరుగా కేంద్రమంత్రి బండి సంజయ్ వెళ్లి పరామర్శించారు. పరామర్శించిన వారిలో జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి , మాజీ మేయర్ సునీల్ రావు , బిజెపి ఈస్ట్ జోన్ నాయకులు , హౌసింగ్ బోర్డ్ కాలనీ ప్రముఖులు , పెద్దలు తదితరులు కార్యకర్తలు ఉన్నారు.

## లంబడాలను షెడ్యూల్ ట్రైబ్ రిజర్వేషన్లలో చేర్చి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా స్వర్ణోత్సవాలు

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 21:**
నెక్లెస్ రోడ్‌లోని భారత మాజీ ప్రధాని భారతరత్న శ్రీమతి ఇందిరాగాంధీ కాంస్య విగ్రహం వద్ద తెలంగాణ బంజారా భారతి ఆధ్వర్యంలో లంబడాలను షెడ్యూల్ ట్రైబ్ రిజర్వేషన్లలో చేర్చి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా స్వర్ణోత్సవాలు నిర్వహించారు. ఈముఖ్య అతిథిగా టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శ్రీ మహేష్ కుమార్ గౌడ్ హాజరై ఇందిరా గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వివేక్ వెంకటస్వామి, డిప్యూటీ స్పీకర్ రామచంద్ర నాయక్, తెలంగాణవార్ రూం ఇంచార్జ్ అనుష, మాజీ ఎంపీ రవీందర్ నాయక్, బంజారా భారతి అధ్యక్షులు జగన్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఉక్కు మహిళ ఇందిరా గాంధీ దేశంలో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకొచ్చారు. సీలింగ్ ఆక్ట్ ద్వారా పేదలకు భూములు పంచిన మహానియురాలు ఇందిరా గాంధీ, బంజరాలను షెడ్యూల్డ్ ట్రైబ్‌లో చేర్చిన చలువ ఇందిరా గాంధీది. ఎవరు ఎంత నిష్పత్తిలో ఉంటే వారికి అంత వాటా అనే రాహుల్ గాంధీ నినాదానికి కట్టుబడి




కుల సర్వే నిర్వహించాం. అన్ని వర్గాలకు కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం ఉంది ప్రతిపక్షాలు సోషల్ మీడియాను దుర్వినియోగం చేస్తున్నారు. మార్ఫింగ్ చేసి అసత్యాలను ప్రచారం చేస్తున్న తీరును తీవ్రంగా ఖండిస్తున్నాం అసత్య ప్రచారాలను నమ్మకండి

## అమావాస్య రోజు అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన శ్రీ గణేష్



**సికింద్రాబాద్ వెలుతురు 21 సెప్టెంబర్:**
మహాలయ అమావాస్య సందర్భంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ బోయిన్ పల్లి చిన్న తోకట్ట కట్ట మైసమ్మ తల్లి దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ముప్పిడి మధుకర్, శరత్,అరుణ్ యాదవ్, శ్రీనివాస్,జాజుల క్రాంతి తదితరులు ఉన్నారు.

## తన రచనల ద్వారా సాంఘిక పరివర్తనకు ప్రయత్నించిన మహాకవి గురజాడ అప్పారావు

***గురజాడ అప్పారావు 163 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లింగంగౌడ్***



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 21:**
ప్రముఖ తెలుగు రచయిత గురజాడ అప్పారావు 163వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ గురజాడ అప్పారావు అతని రచనల ద్వారా సాంఘిక పరివర్తనకు ప్రయత్నించిన మహా కవి అని ప్రజలందరికీ అర్థమయ్యే విధంగా వాడుక భాషల్లో రచనలు చేశారని అతని రచనలు ఈనాటికి ప్రజల మన్ననలు పొందుతూనే ఉన్నాయని అన్నారు. ఇతని రచనలో కన్యాశుల్కం నాటకం అగ్రగణ్యమైనదని,ఈ నాటకం దురాచారాన్ని విమర్శిస్తూ భారతీయ భాషల్లో వెలువడిన అత్యుత్తమ రచన అని అన్నారు.

## ఉద్యమమే ఊపిరిగా జీవించిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ

***కొండా లక్ష్మణ్ బాపూజీ 13 వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లింగంగౌడ్***



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 21:**
స్వాతంత్ర సమరయోధుడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించిన ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 13 వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ అదిలాబాద్ జిల్లాలో జన్మించిన కొండ లక్ష్మణ్ బాపూజీ తన జీవితమంతా బడుగు బలహీన వర్గాల సంక్షేమమే పరమావధిగా సర్వస్వం ద్వారా పోశారని స్వాతంత్ర పోరాటం, నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ కోసం ఇలా మూడు దశల ఉద్యమాల్లో ప్రముఖ పాత్ర పోషించి దేశసేవకు అంకితమైన వ్యక్తి కొండాలక్ష్మణ్ బాపూజీ. దశాబ్దాల ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించిన వేల ఆ స్వప్నాన్ని మాత్రం ఆయన చూడకుండానే తుది శ్వాస విడిచారని అన్నారు



పీర్జాదిగూడ కురుమ నగర్ పేస్ 3 కాలనీలో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు మహిళలు యువతులు బతుకమ్మ వేడుకలు చేసుకున్నారు అందంగా పూలతో పేర్చుకున్న బతుకమ్మల చుట్టూ ఆటపాటలతో వర్షంలోను ఆడారు

**పీర్జాదిగూడ వెలుతురు సెప్టెంబర్ 21:**

## "అమ్మా, చెత్త ఇవ్వండి" మురికిలో పూసిన మల్లెలు"

రాత్రి నిద్రలోనూ సమాజం కోసం కలలు కనేవాడు,
ఉదయం మూడుగంటలకే లేచి రోడ్లపై అడుగేస్తాడు.
చెత్తతో నిండిన వీధుల్ని మల్లెలా మార్చి,
శుభ్రతే తన పూజ, సమాజమే తన దైవం.

తన పిల్లల్ని బడికి పంపలేకపోయినా,
ఇతర పిల్లల కోసం రోడ్లను మెరిసేలా చేస్తాడు.
తల్లికి జ్వరం వచ్చినా, గుండెకు గాయం అయినా,
వీధులపై ఊడవేసే చెయ్యి ఆగదు.

మన ఇళ్లలో చెత్త తీసుకెళ్లి శుభ్రం చేసినా,
మనమేమీ అతని బతుకులను శుభ్రం చేయం.
నెలాఖరులో 100 రూపాయలు ఇవ్వడానికే
వ్యంగ్యమయిన మాటలతో ముక్కలు చేస్తాం.

పుట్టినరోజు పిలుపు రాదు,
పెళ్లిళ్లలో చోటు ఇవ్వరు.
కానీ చావు వచ్చేసరికి మాత్రం
అతన్ని గుర్తు చేసుకుంటారు.
ఎందుకంటే చెత్త తీసుకపోవాలి.

ఈ సమాజం కొరకు ఎన్ని ప్రమాదాలు ఎదురైనా,
నవ్వుతోనే బతుకును అర్పిస్తాడు.

ఆటో రిక్షా చెత్త తీసుకెళ్లినప్పుడూ
"అమ్మా, చెత్త ఇవ్వండి" అని అడుగుతాడు.

అతని మాటల్లో బతుకుదనం,
అతని శ్రమలో జీవన గీతం.
తన చెమట చుక్కలతోనే
మన ఇళ్లకు పండుగ వాసన వస్తుంది.

కానీ మనం చూపేది వ్యంగ్యమే, మనసులో కృతజ్ఞత దొరకదు.
వేతనం సరిపోదు, గౌరవం దక్కదు, అయినా సమాజమే తన ఊపిరి.

సాయంత్రం నాలుగు గంటలవరకు రోడ్లపై,
చల్లని గాలి కన్నా వేడిగా శ్రమిస్తాడు.
చెత్తలోనూ ఆశను వెతుకుతాడు,
మట్టి మధ్య పూలను పూయిస్తాడు.

అతని బతుకే సమాజానికి కవచం, అతని శ్రమే మన ఊపిరి. కనీసం గౌరవం ఇవ్వకపోతే మన మనసులే మురికివీధులు అవుతాయి.

ఓ సమాజమా!
అతని చేతులే నీ శుభ్రతకు పునాది.

అతని చెమటకే గౌరవం ఇవ్వు,
అతని బతుకుకే వెలుగునిచ్చు.



మన్నారం నాగరాజు



## కొండా లక్ష్మణ్ బాపుజీ కి ఘన నివాళులు అర్పించిన పీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 21:**
ఆచార్య కొండా లక్ష్మణ్ బాపుజీ వర్ధంతి సందర్భంగా నక్లెస్ రోడ్డు లో గల ఆ మహనీయుని విగ్రహానికి టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శ్రీ మహేష్ కుమార్ గౌడ్ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉక్కు మనిషి కొండ లక్ష్మణ్ బాపూజీ వారు అనుసరించిన మార్గం మార్గదర్శకం కొండ లక్ష్మణ్ బాపూజీ లాంటి నాయకులు అరుదు కొండ లక్ష్మణ్ బాపూజీ త్యాగ ధనుడు తెలంగాణ కోసం మంత్రి పదవిని త్యాగం చేసిన త్యాగమూర్తి బీసీలు మా వాట ఏది అనే స్థితికి వచ్చాం ఈ కార్యక్రమంలో తెలంగాణ వార్ రూం ఇంచార్జీ అనుష,బీసీ సంఘం నాయకులు , పలువురు నేతలు పాల్గొన్నారు.



## కామ్రేడ్ కంబాలపల్లి గాలయ్య 1వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న న్యాయవాది మంకు మురళి, ప్రజా సంఘాల నాయకుడు కంబాలపల్లి భాస్కర్

**మంచాల వెలుతురు సెప్టెంబర్21:**
మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో కామ్రేడ్ కీర్తిశేషులు కంబాలపల్లిగాలయ్య 1వవర్ధంతి కార్యక్రమం కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథితులుగా న్యాయవాది మంకు మురళి ప్రజా సంఘాల నాయకుడు కంబాలపల్లి భాస్కర్ హాజరై కామ్రేడ్ గాలయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈసందర్భంగా మాట్లాడుతూ కామ్రేడ్ కంబాలపల్లి గాలయ్య తన తండ్రి అయిన కంబాలపల్లి గండయ్య వారసత్వం నుండి కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు జెండా ఎర్రజెండా నాయకత్వంలో అనేక త్యాగాలు ముదుండి తన చనిపోయేంత వరకు ఎర్రజెండా నీడలోనే ఒరిగినటువంటి కామ్రేడ్ గాలయ్య విద్యార్థిదశ నుండి ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘంలో పనిచేసి ఆరుట్ల గ్రామానికి పలుదపాలుగా కార్యదర్శిగా పనిచేసి అనుభవం ఉన్న నాయకుడు గ్రామంలో ఇళ్ల స్థలాలు పంచడంలో కీలకపాత్ర భూదాన భూమి భూస్వామి చెరసాల నుండి 42ఎకరాలు



బుగ్గ తండాపైన ఉన్న భూమి ఒక్కొక్కరికి ఒక ఎకరం చొప్పున పోరాడి సాధించి పంచిన కూలి పోరాటంలో ముందుండి కూలీల ఐక్యతచేసి కూలి పెంచడంలో పోరాటం చేశారు తిప్పాయిగూడ పోరాటంలో 60 రోజులు నల్లగొండ జైలు జీవితాన్ని గడిపినాడు ఆరుట్ల భూపోరాటంలో చంచలగూడ జైల్లో 2నెలపైగానే జైలు జీవితం గడిపినాడు చర్లపల్లి జైల్లో కూడా భూపోరాటాలద్వారానే భూస్వాములు కేసు పెడితే చర్లపల్లి జైల్లో కూడా నెలలు తరబడి జీవితాన్ని గడిపినారు ఆరుట్ల గ్రామంలో గ్రామ పంచాయితీ దగ్గర ఇప్పుడు కరెంట్ బిల్లు కట్టుకుంటున్న బస్టాండ్ వేరే వాళ్లకు అమ్మితే ముందుండి ప్రజల అవసరానికి అనిసాధించారు సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శిగా గ్రామ పంచాయతీ వార్డు మెంబర్ గా కురుమబస్తిలో ఏకగ్రీవగా ఎన్నికకావడం జరిగింది ఉండి అనేక ఉద్యమాల్లో మైనార్టీల మసీదు పైన కొంతమంది మతోన్మాదులు దాడిచేస్తే ముందుండి ఖబర్దార్ అని ముస్లింలకు రక్షణగా ఉండి ముస్లింలకు ఎర్రజెండా బిడ్డగా మతోన్మాదులను తిప్పికొట్టిన చరిత్ర కంబాలపల్లి గాలయ్య గారిది ఇంకెన్నో ఉద్యమాలు నడిపి మన ముందు లేకపోవడం బాధాకరం గాలయ్య ఆశయాలను భవిష్యత్తరాలకు ఎర్రజెండా బిడ్డకు ఘనమైన నివాళులు నడిపించిన చరిత్ర కామ్రేడ్ గాలయ్య గారిది ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు బడ్డు విజయ్, కొండిగారి శంకరయ్య డి ఎస్ పి పార్టీ జిల్లానాయకులు కొండిగారి శ్రావణ్ కుమార్, సిపిఎం పార్టీ నాయకులు కొండిగారి బుగ్గరాములు అలవాల మల్లయ్య బడ్డు వెంకటయ్య కుటుంబసభ్యులు కంబాలపల్లిశ్రీకాంత్, కంబాలపల్లి శ్రీధర్, కంబాలపల్లి బుగ్గ రాములు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా టైగర్స్ కుంగ్ ఫూ, కరాటే బెల్ట్ గ్రేడింగ్ పోటీలు

**హయత్ నగర్ వెలుతురు సెప్టెంబర్ 21:**
ఆదివారం రంగారెడ్డి జిల్లా హయత్ నగర్, సాయి నగర్ కాలనీ గౌతమి స్కూల్ గ్రౌండ్ లో టైగర్స్ కుంగ్- ఫు బెల్ట్ గ్రేడింగ్ టెస్టును ఆర్గనైజర్ మునుకుంట్ల శివ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది ఈ యొక్క బెల్టు గ్రేడింగ్ పోటీలకు వివిధ ప్రాంతాల నుండి 80 మంది విద్యార్థిని,విద్యార్థులు పాల్గొని బెల్ట్ మరియు ప్రశంస పత్రాలు అందుకున్నారు ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి మాస్టర్ మామిడాల శ్రీనివాస్ మాట్లాడుతూ నేడు ప్రస్తుత సమాజంలో విద్యార్థినీ, విద్యార్థులకు పటిష్టంగా ఉండాలంటే చదువుతోపాటు మార్షల్ ఆర్ట్స్ విద్యలు అవసరమని వ్యాయామం చేయడం వల్ల ఆరోగ్యం ఆత్మరక్షణ మరియు క్రమ శిక్షణ , శరీరం దృఢత్వం మంచి మేధస్సు గుండె ధైర్యం ఎవరైనా మన పైన దాడి చేసినప్పుడు తమకు తమ్ము రక్షించుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ఎం శివ గౌడ్ వి .అనిల్ ,క్రాంతి మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు,







# సంపాదకీయం..

## ఎల్ అండ్ టీ హైదరాబాద్ మెట్రో నుంచి ఎందుకు వెళ్లిపోతోంది?



హైదరాబాద్ నగరంలో దీర్ఘకాలంగా మెట్రో రైల్ ను ఎల్ అండ్ టీ సంస్థ నిర్వహిస్తోంది.. సేవల విషయంలోనూ సమర్ధవంతంగా వ్యవహరిస్తోంది. అయితే అటువంటి సంస్థ మెట్రో రైలు ప్రాజెక్టు నుంచి తప్పుకుంటామని వ్యాఖ్యానించడం సంచలనం కలిగిస్తోంది. దీనికి తోడు ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితి కీలక నాయకుడు కేటీఆర్ ముదుపుల వల్లే ఎల్ అండ్ టీ మెట్రో నుంచి వెళ్ళిపోతోందని ఆరోపించారు. దీంతో ఎల్ అండ్ టీ వ్యవహారం రాజకీయంగా సంచలనంగా మారింది..మెట్రో ప్రాజెక్ట్ నుంచి పదేపదే వెళ్ళిపోతామని ఎల్ అండ్ టీ చెబుతుండడం పట్ల రేవంత్ ప్రభుత్వం కూడా సీరియస్ గానే దృష్టి సారించినట్టు తెలుస్తోంది.. పదేపదే వెళ్ళిపోతామని చెబితే.. దానికి తాము సరే అంటామని ప్రభుత్వం చెప్పినట్టు తెలుస్తోంది. మెట్రో రెండో దశ ప్రాజెక్టు ను రాష్ట్ర ప్రభుత్వమే నిర్మించి.. నిర్వహించాలని నిర్ణయించింది. ప్రస్తుతం ఈ పరిణామాలు జరుగుతున్న నేపథ్యంలో మొదటి దశ కూడా తామే నిర్వహిస్తామని ప్రభుత్వం ముందుకు వచ్చినట్టు తెలుస్తోంది.. అప్పులు, వడ్డీలు అధికంగా ఉన్నాయని ఎల్ అండ్ టీ చెబుతుండగా.. ఇచ్చిన ఆస్తులు నిర్వహణ సరిగా లేదని ప్రభుత్వం అసంతృప్తితో ఉంది. అంతర్గతంగాను మెట్రో రైలు నిర్వహణ తనకు ఏమాత్రం ఉపయుక్తంగా లేదని ఎల్ అండ్ టీ అంతర్గతంగా వ్యాఖ్యానించింది. లేఖలు కూడా రాసింది.. మరోవైపు రెండోదశ నిర్మాణానికి సంబంధించి మొదటి విడతలో 24,259 కోట్లు, రెండవ విడుదల 19,450 కోట్లతో ప్రభుత్వమే విస్తరణ చేపడుతుందని ఇటీవల ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. హైదరాబాదులో మెట్రో డెవలప్మెంట్ అథారిటీ పరిధిలోని అన్ని ప్రాంతాలను మెట్రో రైలు తో అనుసంధానించాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం భావించింది. ఇంతటి భారీ విస్తరణకు ప్రణాళికలు చేపట్టిన ప్రభుత్వం.. మొదటి విడత నిర్వహణను చేతుల్లోకి తీసుకోవడానికి ఇబ్బంది ఉండదని భావిస్తోంది. అయితే ప్రభుత్వం తానంతట తానుగా ఆ ప్రతిపాదన పెట్టదని.. ఒకవేళ ఎల్ అండ్ టీ ఓకే అంటే మాత్రం వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని సర్కార్ ఉన్నట్టు తెలుస్తోంది. మనదేశంలో చాలా రాష్ట్రాలలో ప్రభుత్వాలే మెట్రో రైలు వ్యవస్థను నిర్వహిస్తున్నాయి. తెలంగాణలో కూడా అదే విధంగా చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. అవసరమైతే దీనికోసం ఒక ప్రత్యేకమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలనే ఆలోచన ప్రభుత్వ మదిలో ఉంది. నిధుల సమీకరణ కూడా దీనికోసం పనికి వస్తుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే ఎల్ అండ్ టీ కి కేటాయించిన ఆస్తుల విషయంలో నిర్వహణ సరిగా లేకపోవడంతో ప్రభుత్వం అసంతృప్తితో ఉంది. ఆస్తుల నిర్వహణ కూడా ప్రభుత్వం చేతికి వస్తే ఆర్థికంగా భారం కూడా ఉండదని తెలుస్తోంది.ప్రస్తుత పరిస్థితుల్లో మెట్రో నిర్వహణ ఆర్థిక భారం అవుతుందని. ప్రాజెక్టు కోసం భారీగా పెట్టుబడులు పెట్టినప్పటికీ, ఆర్థిక లాభాలు అనుకున్న స్థాయిలో లభించడం లేదని కంపెనీ ఆందోళన వ్యక్తం చేసింది. అందుకే నిర్వహణ బాధ్యతను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వీకరించాలనీ, ఒక స్పెషల్ పర్పస్ వెహికిల్ ను ఏర్పాటు చేయాలని కోరింది. ఎందుకు భారం అవుతోంది? హైదరాబాద్ మెట్రోను నిర్మించడానికి L&T సుమారు 20,000 కోట్ల రూపాయలకుపైగా పెట్టుబడి పెట్టింది. ప్రాజెక్టు ప్రారంభ దశలో మంచి ఆదాయం వస్తుందని కంపెనీ అంచనా వేసింది. కానీ వాస్తవంలో కొన్ని ప్రధాన సమస్యలు తలెత్తాయి. కోవిడ్ ప్రభావం – మహమ్మారి సమయంలో ప్రయాణికుల సంఖ్య తీవ్రంగా పడిపోయింది. ఇంకా పూర్తిగా రికవరీ కాలేదు. ఆపరేషనల్ ఖర్చులు ఎక్కువ – మెట్రో నడపడం, సిబ్బందికి వేతనాలు, విద్యుత్ ఖర్చులు, నిర్వహణా వ్యయాలు అన్నీ భారీగా పెరుగుతున్నాయి. అంచనాలకు తగ్గ ప్రయాణికులు –రోజుకు 10-12 లక్షల మంది ప్రయాణిస్తారని అంచనా. కానీ ఇప్పటికీ 5-6 లక్షల మందికి మించి ప్రయాణికులు లేరు. రుణ భారం – ప్రాజెక్టు కోసం తీసుకున్న అప్పులు, వాటిపై వడ్డీలు కంపెనీకి భారమవుతున్నాయి. ఈ కారణాల వల్లకి నిర్వహణలో ఆర్థిక ఒత్తిడి పెరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర. ప్రస్తుతం మెట్రో ప్రాజెక్టు పూర్తిగా పబ్లిక్-ప్రైవేట్ పార్ట్నర్షిప్ మోడల్లో నడుస్తోంది. ఇందులో ప్రభుత్వాలు భూసేకరణ, అనుమతులు, పాలసీ మద్దతు వంటి సహకారం అందించాయి. కానీ ఆర్థికపరంగా మొత్తం బాధ్యతదే. ఇప్పుడు పరిస్థితులు మారడంతో, కోరుతుంది. నిర్వహణను ప్రభుత్వాలు స్వీకరించాలి. ఒక స్పెషల్ పర్పస్ వెహికిల్ ఏర్పాటు చేసి దానిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, అలాగే భాగస్వాములుగా ఉండాలి. దీని ద్వారా ప్రాజెక్టు కొనసాగింపు, అభివృద్ధి సజావుగా సాగుతుంది. ఒక ప్రత్యేక వాహకం ఏర్పాటు చేస్తే అనేక లాభాలు ఉంటాయి. ఆర్థిక స్థిరత్వం – ప్రభుత్వాల మద్దతుతో నిధులు సమకూరుతాయి. పబ్లిక్ ఇంటరెస్ట్ ప్రాధాన్యం – లాభాల కంటే ప్రజా సేవలకు ప్రాముఖ్యత ఉంటుంది. విస్తరణ సులభతరం – భవిష్యత్లో కొత్త కారిడార్లు, లింకులు సులభంగా నిర్మించవచ్చు. ప్రజల నమ్మకం పెరుగుతుంది – ప్రభుత్వ భాగస్వామ్యం ఉండటం వల్ల మెట్రో సేవలపై విశ్వాసం పెరుగుతుంది. భవిష్యత్లో పరిష్కార మార్గాలు. హైదరాబాద్ మెట్రో దీర్ఘకాలంలో.. విజయవంతం కావాలంటే కొన్ని చర్యలు అవసరం. ప్రయాణికుల సంఖ్య పెంచడం బస్సులు, మెట్రో, MMTS మధ్య ఇంటిగ్రేషన్ బలోపేతం చేయాలి. రాజకీయ మద్దతు – కేంద్రం, రాష్ట్రం కలిసి దీర్ఘకాలిక ప్రణాళిక రూపొందించాలి. ఆదాయ వనరుల విస్తరణ – టికెట్ ధరల కంటే, ప్రకటనలు, రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు, కమర్షియల్ స్పేస్ల ద్వారా ఆదాయం పెంచాలి. సాంకేతికత వినియోగం – స్మార్ట్ కార్డ్, మొబైల్ యాప్లు, డిజిటల్ టికెట్టింగ్ ద్వారా సౌకర్యాన్ని పెంచాలి. హైదరాబాద్ మెట్రో నగరానికి ప్రాణాధారం వంటిది. కానీ దాని నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలు పరిష్కరించకపోతే, భవిష్యత్లో ఇది పెద్ద సమస్యగా మారే అవకాశం ఉంది. L&T లేఖ ద్వారా వచ్చిన సంకేతం స్పష్టమే – ఒక ప్రైవేట్ కంపెనీకి మాత్రమే ఇది భారం అవుతోంది. కాబట్టి కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకుని ఏర్పాటు చేస్తే, మెట్రో ప్రాజెక్టు మరింత స్థిరత్వం పొందుతుంది.

## తీన్మార్ మల్లన్న నూతన పార్టీకి శ్రీకారం

**- ఉమ్మడి మెదక్ జిల్లా నుండి కీలక నియామకాలు...**

**- అవధూత గిరి మహారాజ్ ఆశీర్వాదం పొందిన నాయకులు...**





**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 21:**
తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక మలుపు చోటుచేసుకుంది. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తెలంగాణ రాష్ట్రాధికార పార్టీ పేరుతో కొత్త రాజకీయ పార్టీని స్థాపించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా నుంచి జ్యోతి పండాల్ను పార్టీ ప్రధాన కార్యదర్శిగా, రమేష్ యాదవ్ను కార్యదర్శిగా రాష్ట్ర స్థాయిలో నియమించారు. పార్టీ కొత్త బాధ్యతల నేపథ్యంలో, నాయకులు సంగారెడ్డి జిల్లా ఝరాసంఘం మండలంలోని ప్రాచీన సంగమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బర్దిపూర్లో గల అవధూత గిరి మహారాజ్ ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రధాన కార్యదర్శి జ్యోతి పండాల్, కార్యదర్శి రమేష్ యాదవ్ లతోపాటు టిఆర్పి పార్టీ సభ్యులు నరసింహ, శ్రీకాంత్ హనుమంత్, జగన్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## దేవి శరన్నవరాత్రి వేడుకల్లో డీజే ను బ్యాన్ చేయాలి..

**- బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ ఆర్ లక్ష్మణ్ రావు**

**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 21:**




మన హిందూ సంస్కృతి సాంప్రదాయాలకు విరుద్ధంగా ఈవెంట్ల పేరుతో దేవీ నవరాత్రి వేడుకల్లో పాశ్చాత్య సాంస్కృతిని, డిజె సాంగ్ లతో అశ్లీల నృత్యాలను చేస్తున్నారని బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ ఆర్ లక్ష్మణ్ రావు పేర్కొన్నారు. ఆదివారం కాచిగూడ లోని బజరంగ్ సేన కార్యాలయంలో ఎం. మనోజ్ కుమార్ నరేష్ కుమార్ లతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈవెంట్లలో హిందూ యేతర వ్యక్తులు చొరబడి మన సంస్కృతిని నాశనం చేస్తున్నారని అన్నారు. అందువల్ల దసరా వేడుకల్లో డీజే ను నిషేధించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్ల పరిధిలో జరిగే ఈవెంట్లకు డీజేల పర్మిషన్ ఇవ్వవద్దని ఆయన కోరారు. ఈవెంట్లలో హిందువులే ఉండేలా చూడాలని, ఇతర మతస్తులను వేడుకల్లో పాల్గొనకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఆయన అన్నారు. గతంలో ఇతర మతస్తులు హిందూ వేడుకల్లో వేడుకల్లో పాల్గొనడంతో పలు గొడవలు జరిగాయని ఆయన తెలిపారు. టెక్నీక్స్ నుంచి బౌన్సర్స్ వరకు అందరూ హిందువులే ఉండేలా చూడాలని, ఈవెంట్ కు హాజరయ్యే మహిళలతో సహా ప్రతి ఒక్కరిని చెక్ చేసి పంపించాలని అన్నారు. రాత్రి 12 గంటలలోపు వేడుకలు పూర్తయ్యేలా చూడాలని వారు పోలీస్ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 100 సంవత్సరాలు చేరుకోవడం స్వయం సేవకుల కృషి ఫలితమే

### ఉస్మానియా విశ్వవిద్యాలయం విజయదశమి ఉత్సవంలో భాగంగా రాష్ట్ర గో సేవా ప్రముఖు వెంకట్ నివాస్.






**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 21:**
రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఉస్మానియ విశ్వవిద్యాలయం విజయదశమి ఉత్సవం ఆదివారం సాయంత్రం 5.00గంటలకు ఉస్మానియా యూనివర్సిటీలోని ఠాగూర్ ఆడిటోరియం ముందు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగ విచ్చేసిన వెంకట్ నివాస్ మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేక సంఘం ప్రారంభించి 100 సంవత్సరాలు పూర్తి అయిందని ఈ క్రమంలో రాష్ట్రీయ స్వయంసేవక సంఘ కార్య శతాబ్ది జరుగుతున్న సమయంలో సంఘం 100 సంవత్సరాల్లో అనేక ఒడిదుడుకులు ఎదురుకున్నప్పటికి ఆర్ఎస్ఎస్ దేశ ప్రజల సంస్కృతి సంరక్షణ కోసం నిలబడ్డది , దీంట్లో స్వయం సేవకుల పాత్ర అమోఘమైనదని అంతే కాకుండా రాష్ట్రీయ స్వయంసేవక సంఘం సమాజ%శీ%లో నిరంతర%శీ% పనిచేస్తూ పంచ పరివర్తన తో ఈ సమాజంలో మార్పు కోసం గత 100 సంవత్సరం నుంచి పని చేస్తూ ఉన్నది. ఇందులో భాగంగా కుటుంబ ప్రబోధన్, పర్యావరణము, సామాజిక సమరసత, స్వదేశీ, నాఅనేక శిష్టాచారాలు అనే ఐదు అంశాల గురించి రాబోయే సంఘ శతాబ్ది సమయాల్లో స్వయంసేవకులు ఈ అంశాల పట్ల సమాజాన్ని చైతన్యం చేయాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో బర్కత్పురా బాగ్ సహకార్యవహ మద్దూరి నరసింహులు , పెండెం విజయ్ , విభాగ్ ప్రచారక్ అచ్యుత్, విభాగ్ కళాశాల విద్యార్థి ప్రముఖ్ ప్రసాద్ మరియు పూర్ణ గణేష్ ధరించినటువంటి స్వయంసేవకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## రాజీవ్ గాంధీ డిసెబిలిటీ టి20 ఛాంపియన్షిప్ 2025 టోర్నమెంట్ ను ప్రారంభించిన టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్






**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 21:**
ఉప్పల్ స్టేడియంలో నిర్వహించిన రాజీవ్ గాంధీ డిసెబిలిటీ టి20 ఛాంపియన్షిప్ 2025 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ టోర్నమెంట్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ క్రీడలపై ఎంతో ప్రేమ కలిగిన నాయకుడని స్మరించుకున్నారు.ఫోర్త్ సిటీలో కూడా ఉప్పల్ తరహా అంతర్జాతీయ స్థాయి స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడలపై అపారమైన మక్కువ కలిగిన నాయకుడని, ఆయన నాయకత్వంలో ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తోందని చెప్పారు.వచ్చే ఒలింపిక్స్ నాటికి తెలంగాణను క్రీడా హబ్గా తీర్చిదిద్దే దిశగా చర్యలు జరుగుతున్నాయని అన్నారు.తాను క్రికెట్ అభిమానినని, గతంలో నిజామాబాద్ క్రికెట్ బ్లూ జట్టుకు కెప్టెన్గా వ్యవహరించిన అనుభవం ఉందని గుర్తుచేసుకున్నారు.పిల్లలు క్రీడలపై దృష్టి సారించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలంటూ పిలుపునిచ్చారు.





## బహుజన తేజం బాపూజీ బీసీ

**- పొలిటికల్ ఫ్రంట్ (బీపీఎఫ్) ఘన నివాళులు**

**- అయిలి వెంకన్న గౌడ్**



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 21:** స్వాతంత్ర్య సమరయోధులు, తొలితరం తెలంగాణ ఉద్యమ నాయకులు కొండా లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతి ని ఈరోజు చిక్కడపల్లిలోని "బీసీ పొలిటికల్ ఫ్రెంట్" రాష్ట్ర కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ సమైక్య రాష్ట్ర అధ్యక్షులు ఎస్. దుర్గయ్య గౌడ్, బీసీ పొలిటికల్ ఫ్రెంట్ రాష్ట్ర నాయకులు అయిలి వెంకన్న గౌడ్ లు మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధనకై తన మంత్రి పదవిని తృణప్రాయంగా త్యాగం చేసిన మహనీయుడు, తెలంగాణ ఉద్యమానికి మద్దతుగా జలదృస్యంలో గల తన ఇల్లును కార్యాలయానికి అంకితం ఇచ్చిన ఘనత కొండా లక్ష్మణ్ బాపూజీ కే దక్కుతుందని కొనియాడారు. అనునిత్యం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కోసం పరితపించిన బహుజన నాయకులు, వారి చిరకాలం స్వప్నం సాకారం రాష్ట్రం ఏర్పాటును చూడకుండా మరణించడం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో బైరు శేఖర్ బీసీ రచయిత సంఘం రాష్ట్ర అధ్యక్షులు, అవ్వారు వేణు బీసీ ఇంటలెక్షవల్ ఫోరం రాష్ట్ర నాయకులు, కేశంమోని శ్రీనివాస్ గౌడ్, శ్రీరాములు గౌడ్, భిక్షపతి చారి విశ్వకర్మ మన్మయ సంఘం ,హరిప్రసాద్ పద్మశాలి సంఘం ,కె.వి గౌడ్ ఇంటలెక్షవల్ ఫోరం కో-ఆర్డినేషనేటర్,సీలం శ్రీనివాస్ మున్నూరు కాపు సంఘం, ఇడం అంజనేయులు, రఘు,జగన్ తదితరులు పాల్గొన్నారు .


## విశ్వ భారతి మ్యాక్ సొసైటీ లిమిటెడ్ 24 వ వార్షికోత్సవ ఘనంగా జరిగింది




**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 21:**
సర్వసభ్య సమావేశం ఆదివారం రోజున అంబర్పేట్ లో ధ్రువ ఎలైట్ హోటల్లో జరిగింది కె దయానంద్ సిఇఓ మాట్లాడుతూ కంపెనీ లాభ కష్టాల పట్టికను వివరించారు విశ్వ భారతి మ్యాక్స్ సొసైటీ లాభాల్లో నడుస్తుందని ఆయన అన్నారు. విశ్వ భారతి మ్యాక్ సొసైటీ లిమిటెడ్ చైర్మన్ శ్రీ రామకృష్ణ చంద్రమౌళి మాట్లాడుతూ సమయపాలన సంపూర్ణ సాధన సమయస్ఫూర్తి సేవా నిరతి సానుకూల దృక్పథం సమాలోచనతో కూడుకున్నది మన విశ్వ భారతికి ఆభరణాలు . ఇన్ని సద్గుణాలుకలిగి ఉన్నది కనుక వచ్చే సంవత్సరం రజోత్సవాలు జరుపుకోవడానికి వడి వడిగా అడుగులు వేస్తుంది విశ్వ భారతి మ్యాక్ సొసైటీ భవిష్యత్తులో ఇంకా మంచి లాభాల బాట పట్టడానికి ఇది ఒక శుభ సూచకంగాని భావించవచ్చని ఆయన సూచించారు సభ్యుల సహకారం సంపూర్ణంగా ఉందని మా ప్రగాఢ విశ్వాసం అని రామకృష్ణ చంద్రమౌళి మాట్లాడారు. కార్యక్రమం మొదట్లో శంకరాచార్య స్వాగతం పలుకులు మరియు వందన సమర్పణ చేశారు విశ్వభారతి మ్యాక్స్ సొసైటీకి కొత్త డైరెక్టర్లుగా నియమకైనారు వారి పేర్లు గురువారెడ్డి, విశ్వేశ్వర్ రెడ్డి, జగదీశ్వర చార్యులు, పవమాన రావు ఈ కార్యక్రమంలో ప్రశాంత్ కుమార్, రఘునందన్ గౌడ్, సుఖేష్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, రమాదేవి ,ఓం ప్రకాశ్ , రజని, అనీల్,సందేవ్ , శివ,మాణిక్ తదితరులు పాల్గొని సభను విజయవంతం చేశారు.

## తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు నిలిచేది బతుకమ్మ పండుగ

### తొలి రోజు ఘనంగా జరిగిన ఎంగిలిపూల బతుకమ్మ పండుగ



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 21:**
తెలంగాణలో అతిపెద్ద పండుగ బతుకమ్మ పండుగ తొమ్మిది రోజుల పాటు గౌరీ దేవిని అత్యంత భక్తి శ్రద్ధలతో ఆరాధిస్తారు.ఈ నేపథ్యంలో తొలి రోజు ఎంగిలి పూల బతుకమ్మగా అమ్మవారిని పూజిస్తారు.మనిషికి, ప్రకృతికి సంబంధించిన పండుగగా బతుకమ్మ పండుగను చెప్పుకుంటారు. ఎందుకంటే ప్రతి మనిషి జీవితంకి ప్రకృతితో విడదీయరాని సంబంధం ఉంటుంది.తొమ్మిది రోజులు మాత్రం ప్రతి మనిషి పకృతితో మమేకమై పోతారు అదే బతుకమ్మ పండుగ యొక్క గొప్పతనం. నాచారం లో బతుకమ్మ సందర్భంగా పాల్గొన్న మహిళలు అనిత బాలమణి వర్షిణి సంజన మాధవీ

## ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత...

**- 10 వ వార్డు అధ్యక్షులు గుడ్ల తిరుమల్లేష్**

**తుర్కయంజాల్ వెలుతురు సెప్టెంబర్ 21:**



తుర్కయంజాల్ ప్రభుత్వ పాఠశాల లో సరిపడ ఉపాధ్యాయులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారని తక్షణమే సరిపడ ఉపాధ్యాయులను నియమించాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి దృష్టికి తీసుకెళ్లిన తుర్కయంజాల్ మున్సిపాలిటీ 10వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడ్ల తిరుమల్లేష్ అలాగే తొందరగా ఉపాధ్యాయులను నియమించి విద్యార్థుల బంగారు భవిషత్తుకు బాటలు వేయాలని గుడ్ల తిరుమల్లేష్ గారు ఎమ్మెల్యే గారికి వినతిపత్రం అందించడం జరిగింది ఈ సందర్బంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగన్న మాట్లాడుతూ తక్షణమే డిఇఓ తో మాట్లాడి తుర్కయంజాల్ ప్రభుత్వ పాఠశాలలో సరిపడే ఉపాధ్యాయులను నియమించే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది

## తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం బతుకమ్మ సంబరాల పోస్టర్ ఆవిష్కరణ

**బతుకమ్మ పండుగను సెప్టెంబర్ 21 నుండి 30 వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో నిర్వహించుకోవాలని పిలుపు**

**టిజిఓ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస రావు, మహిళా విభాగ అధ్యక్షురాలు డా.జి.దీపారెడ్డి**




**బషీర్బాగ్ వెలుతురు 21 సెప్టెంబర్:**
తెలంగాణ బతుకమ్మ ఉత్సవాలను పురస్కరించుకుని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే బతుకమ్మ వేడుకల పోస్టర్ ను ఆదివారం, నాంపల్లిలోని టీజీవో భవన్ లో ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో టిజిఓ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస రావు,ప్రధాన కార్యదర్శి ఎ. సత్యనారాయణ, అసోసియేట్ ప్రెసిడెంట్ బి.శ్యాం,కోశాధికారి ఉపేందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ జగన్మోహన్ రావు, మహిళా విభాగ అధ్యక్ష్య కార్యదర్శులు డా.జి.దీపారెడ్డి,జే. సుజాత, డాక్టర్ రామారావు,కృష్ణ యాదవ్,గండూరి వెంకట్,వినోద్ ఇతర కార్యవర్గ సభ్యుల తో కలసి పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మహిళా అధ్యక్షురాలు డా. జి. దీపారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతికి ప్రతికైనా బతుకమ్మ వేడుకలలో మహిళా అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ప్రకృతిని, మానవ సంబంధాలను, సంక్షేమాన్ని బలోపేతం చేసే విశిష్టమైన బతుకమ్మ సంస్కృతి తెలంగాణ ను ప్రపంచంలో గర్వంగా నిలబెట్టిందని అన్నారు.మన ఉనికి మన ఆత్మగౌరవం ఘనతకు దోహదపడుతున్న బతుకమ్మ వేడుకలను ఉద్యమ స్థాయిలో జరుపుకోవాలని, రాబోయే తరాలకు ఈ అపురూప సంప్రదాయాన్ని అందించాలని పిలుపునిచ్చారు. మహిళా ఉద్యోగులందరూ ఈ బతుకమ్మ పండుగను సెప్టెంబర్ 21 నుండి 30 వరకు అన్ని ప్రభుత్వ జిల్లా కేంద్రాలలో నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు.గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను తేదీ 27 సెప్టెంబర్, 2025 రోజున తెలంగాణ గెజిటెడ్ భవన్ కార్యాలయం, గృహకల్ ,నాంపల్లి హైదరాబాద్ నందు నిర్వహిస్తున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మంత్రులు కొండ సురేఖ, ధనసరి అనసూయ (సీతక్క) పాల్గొంటారని తెలియజేశారు.




## ఆర్ఆర్ఆర్ భూనిర్వాసితులకు అండగా ఉంటాం

**- టీజేఎస్ అధ్యక్షులు కోదండరామ్**



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 21:**
రీజినల్ రింగ్ రోడ్డు ఆర్ఆర్ఆర్ భూ నిర్వాసితులు తమకు అండగా ఉండాలని కోరుతూ తెలంగాణ జన సమితి అధ్యక్షుడు కోదండరామ్ ని హైదరాబాద్ లోని వారి కార్యాలయంలో కలవడం జరిగింది. పెద్ద ఎత్తున హాజరైన ఆర్ఆర్ఆర్ భూ నిర్వాసితులను ఉద్దేశించి కోదండరాం మాట్లాడుతూ భూనిర్వాసితులకు తమ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.గతంలో అనేక పోరాటాలలో టీజేఎస్ రైతుల పక్షాన పోరాటం చేసిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. న్యాయం కోసం రైతులతో పాటు ప్రత్యక్షంగా పోరాటంలో పాల్గొంటామని అన్నారు. ప్రభుత్వం ఎందుకు తీసుకోవద్దు అనేది రైతులు అన్ని విషయాలు అధ్యయనం చేయాలని కోరారు. రైతుల న్యాయ పోరాటం కు తమ పూర్తి సహకారం ఉంటుందని చెప్పారు. ఆర్ఆర్ఆర్ కొత్త అలైన్మెంట్ వల్ల కార్పొరేట్ కంపెనీలు,భూస్వాములకు లాభం జరుగుతుందని , ఔటర్ రింగు రోడ్ కు 40 కిలోమీటర్స్ అని ఇప్పుడు 28 కిలోమీటర్ల దూరం లో ఆర్ఆర్ఆర్ అలైన్మెంట్ ఇచ్చారని చౌటుప్పల్, నారాయణపురం, గట్టుప్పల్, మర్రిగూడ మండలం రైతులు కోదండరామ్ దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ రాష్ట్రప్రధాన కార్యదర్శులు పల్లె వినయ్ కుమార్, ఆశప్ప భూనిర్వాసితుల నాయకులు భీమగాని మహేష్ గౌడ్,పల్లె శేఖర్ రెడ్డి, పల్లె పుష్పారెడ్డి, గుండె మల్లేశం , సుర్వి రాజు , నడికుడి అంజయ్య , బద్దుల వెంకటేష్, వర్ధన్ నాగార్జున, గంట కృష్ణారెడ్డి, గుండె జంగయ్య, గాజుల భగత్, భాస్కర్ రెడ్డి, సుర్కంటి కార్తీక్ రెడ్డి, వడ్డేపల్లి స్వామి, సురకంటి శశికళ,చంద్రకళ, పల్లె పుల్లారెడ్డి, కొలను మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణలో బీఎస్పీ బలోపేతమే లక్ష్యం

**మేడ్చల్ నియోజకవర్గంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రం శేఖర్**

**వెలుతురు హైదరాబాద్ సెప్టెంబర్ 21 :**



తెలంగాణలో బీఎస్పీ బలోపేతమే లక్ష్యమని రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రం శేఖర్ అన్నారు. బహుజనులకు రాజ్యాధికారం దక్కినపుడే ఆర్థిక, రాజకీయ, సమానత్వం, అభివృద్ధి సాధ్యమవుతుందని ఉద్ఘాటించారు. ఆధిపత్య అగ్రవర్ణాలు, రాజకీయ పార్టీలకు ఓట్లు వేసినంత కాలం బహుజనుల బతుకులు బాగుపడవని చెప్పుకొ చ్చారు. మేడ్చల్ నియోజకవర్గం లోని నాగారం స్టార్ కన్వెన్షన్ హాల్ లో జిల్లా అధ్యక్షులు బానోత్ రవీం దర్ నాయక్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో నేషనల్ కోర్డినేటర్ ఆథర్సింగ్ రావు, సెంట్రల్ కో ఆర్డినేటర్ సురేష్ ఆర్య, ఆధ్వ ర్యంలో 40 మంది ముఖ్య నాయకు లును బీఎస్పీలో చేర్పించారు. ఈ కార్యక్రమానికి ఇబ్రం శేఖర్ ముఖ్య అతిథిగా హాజరై వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించి, మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన వర్గాల ప్రజలు అన్నిరంగాల్లో రాణించాలంటే రాజకీయంగా పురోగతి సాధించాలని అన్నారు. భారత రాజ్యాంగాన్ని మేనిఫెస్టోగా కలిగిన ఏకైక పార్టీ బీఎస్పీనేనని వెల్లడించారు. ఓటు ఒక పోరాట సాధనమని, దాన్ని అమ్ముకోవడం తమను తాము అమ్ముకోవడ మేనని చెప్పుకొచ్చారు. బహుజను ల ఓటును పదునైన ఆయుధంగా వాడి అధికారంలోకి రావాలన్నది బీఎస్పీ సిద్ధాంతమని ఉద్ఘాటించా రు. ప్రస్తుత పరిస్థితుల్లో దేశానికి మాయావతి మార్గనిర్దేశకత్వం చాలా అవసరమని పేర్కొన్నారు. దేశంలో నూటికి 85% బహుజను లు బీసీ ఎస్సీ ఎస్టీ లు కలిసి బహుజన రాజ్యం వస్తే అన్ని కూడా మనం సాధించికోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్ర ల్ స్టేట్ కో ఆర్డినేటర్ దగిల్ల దయా నంద్ రావు, రాష్ట్ర ప్రధానకార్యదర్శి బోయిని చంద్రశేఖర్ రాష్ట్ర కార్యద ర్శి శీలం అనిత రెడ్డి, జిల్లా ఇంచార్జ్ గౌడసుదర్శన్, రగిరి జ్ఞానేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షులు టీజే వర్ధన్, జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్రి శ్రీరాం జిల్లా కార్యదర్శి సుక్కా దయానంద్ జిల్లా ఈ సి నెంబర్ ఎస్కే వలి, జిల్లా ఈ సి మెంబర్ ఇలాఖత్, జిల్లా బీవీఎఫ్ గ్యార గోవర్ధన్, మేడ్చల్ ఇంచార్జ్ ఎమ్ విజయ్ రాజ్ మేడ్చల్ నియోజక వర్గం అధ్యక్షులు చిర్యాల జంగయ్య ఉప్పల్ నియోజక వర్గం ఇంచర్జ్ కొండ అప్పారావు ఉప్పల్ నియోజక వర్గం అధ్యక్షులు మింద్రల నర్సింగరావు సీనియర్ నాయకులు రాజయ్య, యాకస్వా మి, సుప్రియ, మేడిపల్లి మండల్ అధ్యక్షులు బొట్ల విజయ్, గౌతమ్ రాజు, పీఎంసీ అధ్యక్షులు శ్రీనివాస్, నాగారం కార్యకర్తలు ప్రజలు తదిత రులు పాల్గొన్నారు.

## వచ్చేనెల 4న హైదరాబాద్కులో అచ్యుత గోపి లైవ్ కాన్సర్ట్

### హైదరాబాద్లో వెల్లివిరియనున్న ఆధ్యాత్మిక శోభ

**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 21 :**
ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, గాయని అచ్యుత గోపి లైవ్ కాన్సర్ట్ లో పాల్గొననున్నారు వచ్చే నెల 4 తేదీన హైదరాబాద్ గచ్చిబౌలిలోని బౌల్డర్ హిల్స్ లో జరిగే "అచ్యుత గోపి లైవ్ స్పిరిచ్యువల్ కాన్సర్ట్" ఆధ్యాత్మిక కార్యక్రమం లో అచ్యుత గోపి తన గానామృతంతో ప్రేక్షకులను ఆధ్యాత్మికత భావన తో మంత్రముగ్ధులను చేయనున్నారు. అచ్యుత గోపి భారతదేశ యాత్ర సందర్భంగా తన అమృతగానంతో అక్టోబర్ 4న హైదరాబాద్లోని గచ్చిబౌలిలో జరిగే కార్యక్రమంలో ప్రేక్షకులను అలరించనున్నారు. ఈ ఈవెంట్ ఆధ్యాత్మికత, సంగీతం కలగలిసిన మరో మరపురాని అనుభవాన్ని అందించనుంది. అక్టోబర్ 4న జరిగే ఈ కాన్సర్ట్ టికెట్లు డిస్ట్రిక్ట్ బై జొమాటో యాప్ లో అందుబాటులో ఉన్నాయి. ఈ సందర్భంగా చల్మన్ వృందావన్ సంస్థ ఆధ్వర్యంలో రాధాకృష్ణ అకేషన్స్ సహకారంతో ఆదివారం నోవోటెల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అచ్యుత గోపి వర్చువల్గా హాజరయ్యారు. ఈ సమావేశంలో అచ్యుత గోపి మాట్లాడుతూ.. భగవద్గీత, భాగవతం, భారత సంప్రదాయం, సంస్కృతి గొప్పదనం గురించి వివరించారు. తెలంగాణకు వచ్చేందుకు ఎంతో ఉత్సాహంగా ఎదురు చూస్తున్నానని తెలిపారు. చల్మన్ వృందావన్ చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తుచేశారు. కృష్ణుడు ఎంచుకున్న ప్రజల మధ్య జీవిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. తన జీవితంలోకి వెలుగులు తెచ్చిన కృష్ణ, గోవింద అంటే ఎప్పటికీ తనకు అపార భక్తిభావం ఉందని చెప్పారు. తెలుగు రాష్ట్రాల ప్రజల్లో భక్తిభావం వెల్లివిరుస్తుందని, హైదరాబాద్లో కార్యక్రమం చేయడానికి ఉత్సాహంగా ఎదురుచూస్తున్నానని పేర్కొన్నారు. రాధాకృష్ణుల జీవితంలోని గొప్ప విషయాలు, సందేశాలను అచ్యుత గోపి వివరించారు. మీరూ ఈ ఆధ్యాత్మిక యాత్రలో భాగం అవ్వాలంటే వెంటనే టికెట్లు డిస్ట్రిక్ట్ బై జొమాటో లో బుక్ చేసేయండి. ఈ కార్యక్రమంలో చల్మన్ వృందావన్ సంస్థ స్థాపకురాలు రీతు భగవాన్, తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా కూకట్ పల్లి వివేకానంద నగర్లో ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు...

**కూకట్ పల్లి సెప్టెంబర్ 21 వెలుతురు:**
ఒక్కేసి పువ్వేసి చందమామ.. ఒక్కజాములాయే చందమామ.. అంటూ మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ సంబురాలు కూకట్పల్లి వివేకానంద నగర్ లో ఆదివారం ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా కూకట్పల్లి వివేకానంద నగర్ లోని ఎస్ పిజి ఎలైట్ లోనీ ఆడపడుచులు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చారు. సాయంత్రం ఎస్ పిజి ఎలైట్ వద్ద బతుకమ్మలను ఒకచోట చేర్చి ఆట, పాటలతో సందడి చేశారు. అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా గోరిగె సోములు ఎన్నిక.



**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 21**

భవన నిర్మాణ కార్మిక సంఘం (సీఐటీయు) జిల్లా నూతన ప్రధాన కార్యదర్శిగా రామన్నపేట పట్టణానికి చెందిన గొరిగే సోములు ఎన్నిక కావడం జరిగింది. ఇటీవల చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం(సీఐటీయు) జిల్లా నాలుగవ మహాసభలో 31 మందితో నూతన జిల్లా కమిటీ ఎన్నుకోవడం జరిగింది. జిల్లా నూతన అధ్యక్షుడిగా చీమకండ్ల శ్రీరాములు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా గోరిగె సోములు,జిల్లా ఉపాధ్యక్షులుగా కోట సంధ్యారాణి,కొంగరి మారయ్య, కలకుంట్ల శివకుమార్,వంగాల మారయ్య, ఎస్ కే శీను, సహాయ కార్యదర్శులుగా కూరెళ్ళ నరసింహ, తూటి వెంకటేశ్వర్లు,చుక్క రామచంద్రు, నేర్ల మైసయ్య, కోశాధికారిగా రాధారపు మల్లేష్ తో పాటు తదితర జిల్లా కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గొరిగె సోములు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సంఘటిత ఉద్యమాలు నిర్వహించి ముందుకు పోతానని కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు జిల్లా ప్రతినిధి బృందానికి ధన్యవాదాలు తెలిపారు. ఈనెల 23న సంక్షేమ బోర్డులో ఉన్న క్లైమ్ ఉన్న ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్ప వద్దని భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగే మహా ధర్నాకు భవన నిర్మాణ కార్మికులు జిల్లా వ్యాప్తంగా అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ 13 వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించిన పద్మశాలి కుల సంఘం

**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 21**



స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు, బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటుపడిన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా రామన్నపేటలో కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పద్మశాలి కుల బాంధవులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు రచ్చ యాదగిరి, ప్రధాన కార్యదర్శి కైరంకొండ నాగభూషణం, బాపూజీ ట్రస్ట్ అధ్యక్షులు సంగిశెట్టి సుదర్శన్, పున్న వెంకటేశం, సిరిపురం మాజీ సర్పంచ్ అప్పం లక్ష్మీనర్స,బడుగు రమేష్, సిరిపురం పద్మశాలి సంఘం అధ్యక్షులు జెల్లా శ్రీనివాస్,అశోక్,సహదేవ్,కొంగరి నరసింహ, కోడి పాండు,దత్తాద్రి, అంబదాస్, యాదగిరి, నారాయణ, వనం బిక్షం, ఆదినారాయణ,పాండరీ, సంతోష్, గంజి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## వీరనారి ఐలమ్మ జయంతి ఉత్సవాలను గ్రామ గ్రామాన నిర్వహించాలి.

- రజక వృత్తిదారుల సంఘం.



**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 21**

26న వీరనారి చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలలో మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని రజక వృత్తిదారుల సంఘం నాయకులు తెలిపారు. మండల అధ్యక్షుడు కొండూరు శంకర్ అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఆవనగంటి స్వామి, మండల అధ్యక్షుడు బొడ్డుపల్లి లింగయ్య మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ గొప్పతనం నేటి తరానికి తెలిసే విధంగా ప్రతి గ్రామంలో జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని. ప్రతి గ్రామంలో రజక సొసైటీ కమిటీలను నిర్మాణం చేసుకొని హక్కుల సాధన కోసం సంఘటితంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రజకుడు సంఘం జిల్లా కమిటీ సభ్యులు పొన్న ఉప్పలయ్య, అక్కెనపల్లి లింగయ్య, నడిగిటి పాండు, నడికోటి రమేష్,యాదయ్య, అక్కెనపల్లి, ఆవనగంటి రవి, దవనూరి మల్లేష్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## దసరా సెలవుల్లో దృష్ట్యా విద్యార్థుల తల్లిదండ్రులు తీసుకోవాల్సిన సూచనలు

**- బిజెపి చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పనా యాదవ్**

**చౌటుప్పల్ వెలుతురు సెప్టెంబర్ 21:**



దసరా పండగ దృష్ట్యా పాఠశాల మరియు ఇంటర్ కాలేజీలు సెలవులు ప్రకటించినందున విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులకు మోటార్ సైకిల్ మరియు స్కూటీలు పిల్లలకు ఇచ్చి అక్కడకి ఇక్కడికి పంపించకూడదు పిల్లలు తెలిసి తెలియని వయసు దృష్ట్యా ఒక మోటారు సైకిల్ పై ముగ్గురు లేదా నలుగురు ప్రయాణించి వారి పక్కన వెళ్లే పాదాచారులకు భయభ్రాంతులకు గురి చేస్తున్నారు అదేవిధంగా వాహనదారులు వెళ్లే దారిలో అతివేగంగా వెళ్లి ప్రమాదాలు సంభవించే ఆస్కారం ఉన్నందున హైవేలపై దసరా సెలవుల వలన ఆంధ్ర ప్రాంతానికి వెళ్లే వాహనాలు అధికంగా హైవే రోడ్డుపై ప్రయాణిస్తున్నందున విద్యార్థుల తల్లిదండ్రులు మోటార్ సైకిల్ లను మరియు స్కూటీలను పిల్లలకు ఇచ్చి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దు అదేవిధంగా యువత తల్లిదండ్రుల మాట పెడ చెవిన పెట్టి వారి మాటలు పట్టించుకోకుంటే మీరే చెడిపోయే ప్రమాదం ఉన్నందున విద్యార్థులు దయచేసి తల్లిదండ్రుల సూచనలు తప్పక పాటించండి. అదేవిధంగా విద్యార్థులు మత్తు పానీయాలకు బానిసలు అయ్యే ప్రమాదం పొంచి ఉన్నందున పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి తల్లిదండ్రులకు ఎంత పని భారం ఉన్నా విద్యార్థుల విషయంలో ప్రతిరోజు ఖచ్చితంగా శ్రద్ధ పెట్టవలసిందిగా మనవి!

## దుర్గామాత ప్రతిష్టాపనకు రావాలని సమ్మి గౌడ్‌కి యంగ్ స్టార్ యూత్ ఆహ్వానం




**కేసముద్రం వెలుతురు సెప్టెంబర్ 21:**



కేసముద్రం మండలం తాళ్లపూస పల్లి గ్రామం బొడ్రాయి దగ్గరలో యంగ్ స్టార్ యూత్‌లి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గా దేవి మాత నవరాత్రి ఉత్సావాల్లో భాగంగా రేపు అమ్మవారి ప్రతిష్టాపనకు హాజరుకావాలని యూత్ సభ్యులు కోరగా కాంగ్రెస్ మండల నాయకులు సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్ వారి ఆహ్వానం మేరకు హాజరవుతానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దుర్గాదేవి ప్రతిష్టాపనలో నన్ను భాగస్వామిని చేసి పూజలలో పాల్గొనే అవకాశం కల్పించినందుకు యంగ్ స్టార్ యూత్ సభ్యులందరికీ అదేవిధంగా తాళ్ళపూస పల్లి గ్రామ ప్రజలందరికీ దేవి ఆశీస్సులు నిండు నూరేళ్లు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ యూత్ సభ్యులకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వంగ సురేందర్,వల్లాల రాజేందర్,మాదా సతీష్,నరేటి వేణు,మెంచు మునేష్, వల్లాల శ్రావణ్,తీగల మనోజ్,గుండు ఉదయ్ తదితర సభ్యులు పాల్గొన్నారు..

## నిరుపేద కష్టాలను జయించి మెడికల్ సీట్ సాధించిన యాతాకుల శ్రీజ

### ఆత్మకూరు (ఎస్ )కు గర్వకారణంగా మారిన శ్రీజ

### "కృషే నా ఆయుధం" అంటున్న శ్రీజ

**ఆత్మకూరు(ఎస్ ) వెలుతురు సెప్టెంబర్ 21:**



నిరుపేద కుటుంబంలో పుట్టినా, ఆత్మవిశ్వాసం మరియు కృషితో ఎలాగైనా లక్ష్యాన్ని చేరుకోగలదని నిరూపించింది యాతాకుల శ్రీజ. సూర్యాపేట జిల్లా ఆత్మకూరు (ఎస్ ) గ్రామానికి చెందిన ఈ యువతి, మెడికల్ ప్రవేశ పరీక్షలో అర్హత సాధించి ప్రభుత్వ మెడికల్ కాలేజీ లో సీట్ పొందింది. గ్రామస్థాయిలో మొదటిసారి మెడికల్ సీట్ సాధించిన యువతిగా ఆమె నిలిచింది. శ్రీజ తండ్రి యాతాకుల వెంకన్న, తల్లి వెంకటమ్మ ు ఇద్దరూ వ్యవసాయ కార్మికులు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం నుండి వచ్చినా, శ్రీజ విద్యపై ఉన్న ఆసక్తితో ప్రతి అవరోధాన్ని అధిగమించింది.

**తప్పని కష్టాలు తడబడని అడుగులు**

నిత్యం ఎదురయ్యే కరెంట్ సమస్యలు, పాఠ్యపుస్తకాల కొరత, ఆర్థిక ఇబ్బందుల మధ్యన చదువును కొనసాగించడమే ఆమెకు సవాలుగా మారింది. అయినా, "నాకు చదువు తప్ప ఇంకేం లేదు, అది నా కుటుంబానికి వెలుగు తెస్తుంది" అని చెప్పుకుంటూ చదువులో వెనకడుగు వేయలేదు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న శ్రీజ, తక్కువ వనరులతోనే నీట్ వంటి కఠినమైన పరీక్షకు సన్నద్ధమై మెరిసింది. కొవ్వొత్తి వెలుగులో చదివిన రోజులు, పుస్తకాలు లేక స్నేహితులనుంచి తీసుకోవడం.. ఇవన్నీ ఆమె విజయంలో భాగమయ్యాయి.

**గ్రామం గర్వించే ఆణిముత్యం**

శ్రీజ సాధించిన విజయం వ్యక్తిగత ఘనత మాత్రమే కాక, గ్రామ సమాజానికి గర్వకారణంగా మారింది. "ఈమె విజయంతో మా పిల్లలకు స్ఫూర్తి వచ్చింది" అని గ్రామ పెద్దలు వ్యాఖ్యానించారు. కుటుంబం, గురువులు, స్నేహితులు ఆమె విజయానికి తోడయ్యారు.

**ఇప్పుడది ఒక్కరి గాథ కాదు ఎంతో మందికి మార్గదర్శనం**

"కష్టపడి చదివితే విజయాన్ని ఎవరూ ఆపలేరు. నా కథ విన్న వాళ్లంతా తమ జీవితంలో చదువుతో ఎదగాలని నమ్మకం పెంచుకోవాలి" అని శ్రీజ చెప్పారు. ఇప్పటికే ఆమె కథ యువతలో ఆశను నింపుతోంది. నిరుపేదల కష్టాల మధ్య కూడా విజయం సాధించవచ్చునని ఈ కథ నిరూపిస్తోంది.



పట్టుదల ఉంటే సాధ్యం కానిది ఏదీ లేదు

**యాతాకుల శ్రీజ కథ, కృషి, తపన, సమయపాలన విజయం అనే సూత్రానికి నిలువెత్తు ఉదాహరణ.**

ఈ విజయంతో ఆమె కేవలం కుటుంబాన్ని మాత్రమే కాదు, గ్రామాన్ని, పరిసర ప్రాంతాల యువతను స్ఫూర్తితో నింపుతోంది. ఆమె విజయం ద్వారా ఆత్మకూరు గ్రామం గర్వించగలిగింది. స్థానికులు, గ్రామ పెద్దలు ఆమెను అభినందిస్తూ, మిగిలిన విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తున్నదని యువతి ని ప్రశంసిస్తున్నారు.

## వర్షపు నీటిని భూమిలో ఇంకిద్దాం భూగర్భజలాలను పెంపొందిద్దాం

### వర్షపు నీటి సంరక్షణతోనే నీటి ఎద్దడి సమస్యకు పరిష్కారం

### హైదరాబాద్ నగరంలో ప్రతి ఇంటికి ఇంకుడు గుంత తప్పనిసరి

### భూగర్భ జలాలు పెంపొందించే దిశగా ప్రతి ఒక్కరు సైన్యంలాగ కదలాలి

### ఇంకుడు గుంతల పై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలి

### - హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 21:**

ఇటీవల నగరంలో సాధారణం కన్నా అధికంగా వర్షపాతం నమోదవుతున్నా... పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా విస్తరిస్తున్న నివాస, వాణిజ్య సముదాయలతోపాటు ఖాళీ స్థలాలు, బహిరంగ ప్రదేశాలన్నింటిని కాంక్రీట్‌తో



కప్పేస్తుండటంతో వర్షపు నీరు భూమిలోకి ఇంకే పరిస్థితి లేక భూగర్భజలాలు అడిగంటిపోతున్నాయి. ఫలితంగా తాగు నీటి కంటే నిత్యావసరాల నీటికోసం ట్యాంకర్ల డిమాండ్ పెరుగుతోంది. నగర తాగు నీటి అవసరాల కోసం జలాలను సుదూర ప్రాంతాల జలాశయాల నుంచి తరలించి శుద్ధి చేసి సరఫరా చేస్తుందుకు కోట్లాది రూపాయలు ఖర్చు అవుతుండగా... నగరంలో కురుస్తున్న వర్షపు మిలియన్ కొద్ది చుక్కలు వరద ప్రవాహంగా మారి మురుగు నాలల్లో వృధాగ కలిసి పోతున్నాయి.భూగర్భజలాలను పెంచితే సీజన్‌తో సంబంధం లేకుండా నిత్యావసరాల కోసం సరఫరా చేసే ట్యాంకర్ తాకిడి తగ్గుతుంది.నీటి సంరక్షణలో భాగంగా వర్షపు నీటిని ఒడిసి పట్టి భూమిలోకి ఇంకేలా చేసి భూగర్భ జలాలను పెంచవచ్చు.మరోవైపు భారీ వర్షాలు కురిసినప్పుడు నగరంలో వరదలను నివారించవచ్చు.





**'ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత'**

మహానగంలో నీటి సంరక్షణ చర్యల ద్వారా ప్రతి ఇంటా భూగర్భ జలాలను రీస్టోర్ చేసుకునే దిశగా ఇప్పటికే నల్లా కనెక్షన్ ఉన్న వారితో పాటు కొత్త కనెక్షన్ తీసుకోవాలనుకునే వారి ఇంటి ప్రాంగణంలో ఇంకుడుగుంతల ఏర్పాటు హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్ తప్పనిసరి చేసింది. నగరంలో రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పథకంలో భాగంగా 'ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత'అనే పేరుతో గతంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.ఇంకుడు గుంత నిర్మించుకోవడానికి అర్హత కలిగిన జియాలజిస్టులతో అవసరమైన సాంకేతిక సహకారాన్ని జలమండలి అందించనుంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 300 చదరపు మీటర్ల కంటే ఎక్కువ విస్తీరణంలో నిర్మించే ఇళ్లలో ఇంకుడు గుంతల నిర్మాణం తప్పనిసరి. నల్లా కనెక్షన్కు సంబంధించిన పర్మిషన్ లెటర్ లో సైతం ఇంకుడు గుంతల ఏర్పాటు షరతు ఉంటుంది. అయితే భవన నిర్మాణం సమయంలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకున్నా.. కాలక్రమేణా దాన్ని పునరుద్ధరించుకోవడంలో ఆసక్తి చూపని వాళ్లను, మరి కొందరు అసలు ఇంకుడు గుంతలు నిర్మాణమే చేపట్టకుండానే ఇళ్లు నిర్మించుకున్న వాటిని గుర్తించి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని వారికి సూచించడం జరిగింది.

**శాస్త్రీయ పద్ధతిలో ఇంకుడు గుంతల నిర్మాణం**

హైదరాబాద్ లో భూగర్భ జలాలు క్షీణత లేకుండా ఉండేందుకు శాస్త్రీయ పద్ధతిలో ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపట్టే విధంగా వినియోగదారులకు అవగాహన కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. భూగర్భజలాల పెంపు కోసం ప్రజా స్థలాలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. స్థలాలు,కాలనీలు,ప్రభుత్వ సముదాయాలు, విద్యా సంస్థలు,రోడ్డు పక్కన గల నివాస, వాణిజ్యసముదాయల రూఫ్ టాప్ నుండి కిందికి పడే వర్షపు నీటిని పైపుల ద్వారా సంరక్షణ కోసం ప్రజా ఇంకుడు గుంతల ఏర్పాటుకు సిద్ధమైంది. ఇప్పటికే జలమండలి బృందాలు ఎన్జీవోల సహకారంతో సర్వే ద్వారా ఎక్కడెక్కడ ఏర్పాటు చేయాలని ప్రాంతాలు గుర్తించింది.

ఈ సంవత్సరం కాలనీలు మరియు ప్రభుత్వ పాఠశాల భవనాలలోని సాధారణ ప్రాంతాలలో ఎండిపోయిన/నిర్జీవమైన హ్యాండ్/పవర్ పంపుల బోర్ బావుల చుట్టూ వర్షపు నీటి సేకరణ నిర్మాణాలను చేపట్టడం జరిగింది. ఈ సంవత్సరం సుమారు 16000 వాటర్ హార్వెస్టింగ్ నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకొని హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్, జీహెచ్ ఎంసీ, హెచ్ఎండీఏ సమన్వయంతో లక్ష్యం దిశగా సాగుతుంది.

